## అభిమానంతో చేతిపై మంత్రి కేటీఆర్ టాటూ


టాటూ చూపిస్తున్న ఎమ్మెల్యే

గిర్మాజీపేట, అక్టోబర్ 17: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌పై ఉన్న అభిమానంతో బీఆర్‌ఎస్ వరంగల్ 33వ డివిజన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ బాలబైన శేఖర్ కేటీఆర్ చిత్రపటాన్ని తన చేతిపై టాటూగా వేసుకుని అభిమానాన్ని చాటాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ను నమ్మిన కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. గతంలో శేఖర్ సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని తన చేతిపై టాటూగా వేసుకొని అభిమానాన్ని చాటుకున్నాడని గుర్తుచేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పదకొండు మందికి జరిమానా

కాజీపేట, అక్టోబర్ 17 : కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపినందుకు న్యాయమూర్తి ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, మరో పదకొండు మందికి మంగళవారం జరిమానాలు విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ సీఐ కే సుజాత తెలిపారు. ఆమె తెలిపిన ప్రకారం.. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రాంతాల్లో మంగళవారం సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన పదమూడు మందిని పట్టుకుని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్‌రావు ముందు హాజరు పరిచినట్లు చెప్పారు. వీరిలో పీట్ల నర్సింగరావు, పొనుగంటి గణేశ్‌లకు న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష, మరో పదకొండు మందికి రూ.15,700 జరిమానాలు విధించారని తెలిపారు. రెండు రోజుల జైలు శిక్ష విధించిన ఇద్దరిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించామని వివరించారు.

# పేదల మ్యాని'ఫెస్ట్'

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై అన్ని వర్గాల హర్షం
- నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట
- అండగా నిలుస్తామంటూ సంతృప్తి
- అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా సీఎం కేసీఆర్ ప్రకటన

వరంగల్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): భారత రాష్ట్ర సమితి మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను అన్ని వర్గాలు స్వాగతిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. రాష్ట్రంలోని ప్రతి ఊరు, బస్తీని సమగ్రంగా అభివృద్ధి చేసింది. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని కొనసాగించడంతోపాటు సంక్షేమ పథకాలను మరింత విస్తృతం చేస్తూ బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ మ్యానిఫెస్టోను ఇటీవల ప్రకటించారు. అందులోని అంశాలపై అన్నివర్గాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న పథకాలను మరింత విస్తృతం చేయడంతోపాటు అన్నివర్గాలకు అండగా నిలిచేలా మ్యానిఫెస్టో ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు పూర్తిగా స్వాగతిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఎక్కడా..ఎవరూ అమలు చేయలేదని అంటున్నారు. పేదల అభ్యున్నతికి మరింత తోడ్పాటు అందించేలా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ఉన్నదని విశ్లేషకులు చెబుతున్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామని ప్రకటించడంపై నిరుపేద కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు తెల్లకార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా అమలు చేస్తామని పేర్కొనగా, బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించనున్నది. ప్రస్తుతం అమలవుతున్న రైతు బీమా తరహాలోనే ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం వర్తించనున్నది. రాష్ట్రంలో ప్రస్తుతం 46లక్షల మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ఉండగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్ ఇవ్వడంతోపాటు ఇప్పుడు ఇస్తున్న మొత్తాన్ని పెంచనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం రూ.2,016 ఉన్న పింఛన్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ వచ్చిన మొదటి ఏడాదిలో రూ.3,016 కు, ఆ తర్వాత ఏటా రూ.500 చొప్పున పెంచి రూ.5వే లు చేయనుంది. దివ్యాంగుల పింఛన్‌ను ఇదే పద్ధతిలో రూ.6,016 వరకు పెంచనుంది. రాష్ట్రంలో 70లక్షల మందికి పంట పెట్టుబడిని సమకూరుస్తున్న రైతుబంధు పథకం కింద ప్రస్తుతం ఎకరానికి రూ.10వేలు ఇస్తుండగా, ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాది రూ.12వేలకు, క్రమంగా రూ.16వేలకు పెంచనున్నా రు. వడ్ల కొనుగోలు ప్రక్రియను యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించారు. మహిళా సంక్షేమం విషయంలో బీఆర్‌ఎస్ మరోసారి ప్రత్యేకతను చాటుకున్న ది. అర్హులైన మహిళలకు ప్రతి నెల రూ.3వేల చొప్పున భృతి ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చర్యలతో వంట గ్యాస్ సిలిండర్ భారం ప్రస్తుతం మో యలేని విధంగా తయారైంది. వంట గ్యాస్ ధరల నుం చి ఉపశమనం కల్పించేలా బీఆర్‌ఎస్ ప్రత్యేక విధానాన్ని తేనున్నది. పేద మహిళలకు రూ.400కు గ్యాస్ సిలిండర్ సరఫరా చేయనున్నట్లు మ్యానిఫెస్టోలో ప్రకటించింది. మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించనున్నారు. ఉచిత విద్య, వైద్యం దిశగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో విధానాలను అమలు చేస్తున్నది. ఉచిత వైద్య ప్రక్రియలో భాగంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం కోసం అందించే మొత్తాన్ని రూ.5లక్షల నుం చి రూ.15లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించడంతోపాటు ప్రస్తుతం అమలవుతున్న హౌసింగ్ విధానాన్ని కొనసాగించనున్నట్లు బీఆర్‌ఎస్ పేర్కొన్నది. సామాజిక సమతూకం దిశగా బీఆర్‌ఎస్ మరో కీలక విషయాన్ని మ్యానిఫెస్టోలో చేర్చింది. అగ్రవర్ణాల్లోని పేదల చదువుల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకులాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అనాథ పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక విధానాన్ని అమలు చేయనున్నట్లు బీఆర్‌ఎస్ ప్రకటించింది. ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్‌పై అ ధ్యయన కమిటీని నియమించనున్నట్లు బీఆర్‌ఎస్ పే ర్కొన్నది. అసైన్ ల్యాండ్ హక్కులపై ప్రత్యేక విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది. మైనారిటీల సంక్షేమంలో దేశంలోనే ఆదర్శంగా ఉన్న బీఆర్‌ఎస్ ప్రభు త్వం దీన్ని మరింత విస్తృతం చేసేలా చర్యలు తీసుకోకున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. అన్ని వర్గాలకు వర్గాలకు మరింత తోడ్పాటు అందించేలా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ఉండడంతో సర్వత్రా ఆమోదం వస్తున్నది.

# ఆసరా పెన్షన్ల పెంపుపై హర్షం

- బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పార్టీ అధినేత హామీపై సంబురాలు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు
- వరంగల్ జిల్లాలో 1,26,734 మంది ఆసరా లబ్ధిదారులు



వరంగల్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్ల మొత్తాన్ని పెంచనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించటంపై సకల జనులు హర్షం వెలిబుచ్చుతున్నారు. వాడవాడనా సంబురాలు జరుపుకుంటున్నారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తున్నారు. ఇటీవల ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాల్లో ఆసరా పెన్షన్ల మొత్తం పెంపు ఒకటి. పేదలపై గౌరవంతో ఇవాళ నేను రాష్ట్రంలోని ఆసరా పెన్షన్ల లబ్ధిదారులందరికీ ఒక తీపి కబురు చెబుతున్నట్లు మ్యానిఫెస్టో ప్రకటిరించన రోజు సీఎం కేసీఆర్ తెలిపారు. ఇప్పుడు మనం ఇచ్చుకుంటున్న పింఛన్ రూ.2,016 మొదటి సంవత్సరం రూ.వెయ్యి పెంచుతం. అంటే రూ.3,016 పెంచుకుంటం. ఐదు సంవత్సరాల్లో పింఛన్ రూ.5వేలకు పెంచుతామని హామీ ఇస్తున్న.. దివ్యాంగుల పెన్షన్ ఈ మధ్యనే రూ.4,016కు పెంచినం. రాబోయే ఐదేళ్లలో రూ.6,016కు పెంచుతామని హామీ ఇస్తున్నాం. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారం ఒకేసారి పడదు. సాధ్యాసాధ్యాలతో పరిశీలించిన తర్వాత బాధ్యతతోని మా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఈ హామీలిస్తున్నామని బీ ఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. దీంతో జిల్లాలోని ఆసరా పెన్షన్ల లబ్దిదారులు మురిసిపోతున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయదుందుబి మోగించటం, అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్ల మొత్తం పెరగటం ఖాయమని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఆసరా పథకం ద్వారా 1,26,734 మంది లబ్ధిదారులు పెన్షన్లను పొందుతున్నారు. వీరికి ప్రతినె లా ప్రభుత్వం రూ.28,94,74,216 పింఛన్ అందజేస్తున్నది. 1,26,734 ఆసరా పెన్షన్లలో వృద్ధాప్య 48,709, వితంతు 47,656, దివ్యాంగులవి 16, 127, గీత 2,976, చేనేత 2,32 7, బీడీ కార్మికుల వి 5,719, ఒంటరి మహిళలవి 3,220 ఉన్నాయి. జీడబ్ల్యూఎంసీలో జిల్లాకు చెందిన డివిజన్లలో 48,159 మంది ఆసరా పెన్షన్ల లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలో మండలాల వారీగా చెన్నారావుపేటలో 5,817, దుగ్గొండిలో 7,212, గీసుగొండలో 5,108, ఖానాపురంలో 5,169, న ల్లబెల్లిలో 5,999, నర్సంపేటలో 6,088, నెక్కొండలో 8,034, పర్వతగిరిలో 7,158, రాయపర్తిలో 8,550, సంగెంలో 7,596, వర్ధన్నపేటలో 5,66 3, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 4,452, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 1,729 ఆసరా పింఛన్ల లబ్ధిదారులు ఉన్నట్లు తెలిసింది. శాసనసభ ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే జిల్లాలోని ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు ఆసరా పథకం ద్వా రా లబ్ధి చేకూరనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు అందనున్నాయి.

## పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

### అదుపులో 11మంది పేకాట రాయిళ్లు

నర్సంపేట రూరల్, అక్టోబర్17: పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి భారీగా నగదు స్వాధీనం చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం.. మండలంలోని రాజపల్లి గ్రామ శివారులో నర్సంపేట శాంతినగర్‌కు చెందిన చిర్ర రవికుమార్, నర్సంపేట గాంధీనగర్‌కు చెందిన గట్టె ఆగయ్య, నర్సంపేట మండల ముగ్ధుంపురానికి చెందిన ఆంగోతు బాలు, ఆంగోతు సంతోష్, నర్సంపేట వల్లబ్‌నగర్‌కు చెందిన కొరాడి స్వామి, నర్సంపేటకు చెందిన ఎండీ హుస్సేన్, ఖానాపురం మండలం దబ్బీర్‌పేటకు చెందిన పేరబోయిన అనిల్, ఇదే మండలం అశోక్‌నగర్‌కు చెందిన బుడిగె అశోక్, నర్సంపేట సర్వాపురానికి చెందిన గండికోట సాయికుమార్, ఖానాపురం మండలం అశోక్‌నగర్‌కు చెందిన బుడిగె రాజు, ఇదే మండలం అశోక్‌నగర్‌కు చెందిన ఎల్ది శ్రీనివాస్, చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బొంత కుమార్‌లు కలిసి మంగళవారం పేకాట ఆడుతున్నారు. పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, సీఐలు పీ రమేశ్, పీ దేవేందర్, ఎస్సైలు వీ లవన్‌కుమార్, బీ శరత్‌కుమార్‌లు నర్సంపేట మండలం రాజపల్లి గ్రామ శివారులోని పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో నగదు రూ.1,07,190లు, 09 సెల్‌ఫోన్లు, 03 ద్విచక్రవాహనాలు, ప్లేయింగ్ కార్డ్సును టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పేకాట ఆడుతున్న 12మందిలో 11మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, మరో వ్యక్తి ఆంగోతు సంతోష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల తదుపరి చర్యల కోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులు చివరకు నర్సంపేట ఎస్సై శీలం రవికి నిందితులను అప్పగించారు.


నగదు, సెల్‌ఫోన్లను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## మృతుడి కుటుంబానికి దివ్యాంగుల ఆర్థిక సాయం

రాయపర్తి, అక్టోబర్ 17 : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి మహ్మద్ రాజ్ మహ్మద్ కుమారుడైన మానసిక, శారీరక దివ్యాంగుడు మహ్మద్ రఫీ (14) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రా మంలోని స్ఫూర్తి, ఆదర్శ దివ్యాంగుల సంఘాల సభ్యులు మంగళవారం మృ తుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.4 వేల నగదును అందజేశారు. ఆర్థిక సాయం అందించిన దివ్యాంగులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ముప్పిడి శ్రీలత, కత్తి శ్యామ్, గాదె అని త, పెంతల రమ, బల్ల యాకలక్ష్మి, గు మ్మడి రాజుల స్వరూప పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**

★I, FARHATH YASMEEN W/O. MOHAMMED RAFEEQ PASHA, R/o. 3-1-243/6/1, Kakatiya Colony Near Reliance Smart, Alankar Junction Hanamkonda District - 506 001, T.S. have changed my Daughter name as FAIQA (Old Name) to MEHWISH NAAZ (New Name).
NTW-00

**CHANGE OF NAME**

★I, ALMIN ABUWANI, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, GR Gutta, Near Jamat Khana, Warangal-506 002, Changed My Name from ALMIN ABUWANI to ALMIN MADAT ALI ABUWANI for all future purposes.
NT-6224

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565